www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 29 డిసెంబర్ 2023



ఎస్ఎస్ఎ ఉద్యోగుల 'వంటా -వార్పు'

ప్రజాశక్తి-నెల్లూరు : తమ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం నాటికి 9వ రోజు చేరుకుంది. నిరవధిక సమ్మె కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. వారికి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంఘీభావం తెలిపారు. టిడిపి ప్రభుత్వ హయాంలోనే సమగ్ర శిక్షా ఉద్యోగులకు వేతనాలు పెంపుదల జరిగిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వానికి ఉద్యోగులు అంటే లెక్క లేదన్నారు. సర్వశిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు జిల్లా మున్సిపల్ సంఘం కార్మికుల నాయకులు, వీఆర్ఏల సంఘం జిల్లా నాయకులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ప్రసాద్ పాల్గొని సంఘీభావం తెలిపారు.

దీక్షలకు మద్దతుగా మాట్లాడుతున్న మాజీ మంత్రి సోమిరెడ్డి

రాజకీయ సుడిగుండాలు..!

వైసిపి నుంచి ముగ్గురు ఎంఎల్ఎల దూరం - సిపిఎం పాదయాత్రలు, లోకేష్ నెలరోజు యాత్ర

రౌండప్

రాజకీయాల ఈ ఏడాది వేగంగా మారాయి. మరో మూడు నెల్లలో ఎన్నికల రానున్నందుకు ఈ ఏడాదంతా ఎవరి రాజకీయ వ్యూహాలు వారు చేశారు. వైసిపి నుంచి ముగ్గురు ఎంఎల్ఎలు ఒక్కసారి రాజీనామా చేసి, టిడిపివైపు వెళ్లారు. జిల్లా రాజకీయ చిత్రంలో ఇదే ప్రధానం. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం జిల్లా వ్యాప్తితంగా పాదయాత్రలు నిర్వహించింది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర జిల్లాలో నెలరోజుల పాటు సాగింది. ఇది ఆపార్టీకి నూతన ఉత్సాహం నింపింది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

2023 రాజకీయ సుడిగుండాలు సాగాయి. అనేక రాజకీయ పరిణామాలు జరిగాయి. 2024లో సాధారణ ఎన్నికలు జరగను న్నందున మారుతున్న రాజకీయ పరిణామాలు ముందుగానే గుర్తించిన కొందరు వ్యక్తులు పార్టీలు మారుతున్నారు. ఎన్నికల రానున్న నేపథ్యంలో వైసిపి, టిడిపిలో టికెట్ల గోల సాగుతోంది.

లోకేష్ యువగళం పాదయాత్ర దృశ్యం (ఫైల్)

2019 ఎన్నికల సమయంలో వైసిపి నుంచి గెలిచిన ముగ్గురు ఎంఎల్ఎలు ఒకేసారి ఆపార్టీకి రాజీనామా చేసి, టిడిపిలో చేరారు. వెంకటగిరి, నెల్లూరు రూరల్, ఉదయగిరి ఎంఎల్ఎలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు పార్టీ మారారు. టిడిపిలో తన రాజకీయ భవిష్యత్తును చూసు కొనున్నారు. ఇద్దరు ఎంఎల్ఎలకు టికెట్ రానుండగా, ఉదయగిరి ఎంఎల్ఏకి టికెట్ అనుమానమేనంటున్నారు. వైసిపిలో అనేక రాజకీయ పరిణామాలు చోటు చేసు కుంటున్నాయి. ఇదే క్రమంలో 46 మండలాలున్న నెల్లూరును 38 మండలాలుగా కుదించి ఏర్పాటు చేశారు. రాజకీయ ముఖచిత్రాలు మారాయి. టిడిపి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలపై అనేక ఆందోళనలు నిర్వహించింది. ప్రజా సమస్యల అజెండాగా సిపిఎం జిల్లా వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించింది. మూడు చోట్ల నుంచి సాగిన యాత్ర నెల్లూరులో ముగిసింది. ఎంఏ గఫూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టిడిపి, జనసేన పార్టీల మధ్య రాజకీయ పొత్తు కుదిరింది. గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేసిన జనసేన పార్టీఈ దఫా టిడిపితో పొత్తు కొనసాగనివ్వనుంది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర జిల్లాలో నెలరోజులు కొనసాగింది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని పది నియోజకవర్గాల్లో జరిగిన పాదయాత్రతో ఆపార్టీలో నూతనోత్సాహం సాగింది.

సిపిఎం పోరుబాట దృశ్యం(ఫైల్)

గత ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన మాజీ మంత్రి పి. నారాయణ ఇటీవల వరకు సొంత వ్యాపారాల్లో బిజీబిజీగా ఉండి ప్రస్తుతం నెల్లూరు నగరంలో కలియతిరుగుతున్నారు. మేయర్ స్రవంతి వైసిపిలో గెలిచి తరువాత టిడిపి వైపు మొగ్గుచూపి, మళ్లీ సొంత గూటికి చేరారు. అధికార వైసిపికి ఈ ఏడాది కలిసొచ్చినట్లు కనిపించడం లేదు. ముగ్గురు ఎంఎల్ఎలు పార్టీని వీడగా సగం నియోజకవర్గాల్లో గ్రూపు తగాదాలు కనిపిస్తున్నాయి. నెల్లూరు నగరం, ఉదయగిరి, కావలి, ఎంఎల్ఎలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. నెల్లూరు అనిల్‌కుమార్‌యాదవ్‌కు వ్యతిరేకంగా రూప్‌కుమార్‌యాదవ్, ముక్కాల ద్వారకా నాథ్, కావలిలో ఎంఎల్ఏకి వ్యతిరేకంగా సుకుమార్‌రెడ్డి, ఉదయగిరి ఇన్‌ఛార్జ్ వ్యతిరేకంగా బయిరుగు వైసిపి నేతలు తిరుగుబావుటా ఎగురవేశారు. కాంగ్రెస్ పరిస్థితి ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. కేవలం కొందరు కార్యకర్తలు మాత్రమే పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బిజెపి పరిస్థితి మరీదారుణంగా మారింది. ప్రజా ఆందోళనలు లేవు. పార్టీ కార్యక్రమాలు లేవు. బలమైన నాయకత్వం కనిపించడం లేదు. ఈ ఏడాది రాజకీయాల్లో తీవ్రంగా దెబ్బతిన్నది అధికారవైసిపి కాగ, రాజకీయంగా కొంత లబ్ధిపొందింది. టిడిపి మాత్రమే.

హెల్మెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉచితంగా హెల్మెట్లు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అదాని కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులలో భద్రతా సంస్కృతి పెంపొందించే ప్రయత్నంలో భాగంగా ద్విచక్ర వాహనాల్లో ప్రయాణించే ఉద్యోగులందరికీ ఉచితంగా హెల్మెట్లను గురువారం అదాని కృష్ణపట్నం పోర్టు సిఇఒ జిజెరావు పంపిణీ చేశారు. పోర్టు సిఇఒ జిజెరావు మాట్లాడుతూ పోర్ట్ లోని ప్రతి ఉద్యోగి భద్రత ప్రమాణాలను తప్పక పాటించి సురక్షితంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఉద్యోగులతో పాటు ప్రతి జీవితం చాలా ముఖ్యమైందన్నారు. ప్రతి ఒక వ్యక్తి సురక్షితంగా భద్రత చర్యలు పాటిస్తూ పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సి ఉందన్నారు.కార్యక్రమంలో పోర్టు సిఒఒ సంజయ్, కొత్త, రాజన్, బాబు, అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, కార్పొరేటర్ అఫైర్స్ హెడ్ జి వేణుగోపాల్, సేఫ్టీ హెడ్ రామకష్ణ, సెక్యూరిటీ డిజిఎం మనోహర్ బాబు,హెచ్ ఆర్ డిజిఎం సిహెచ్ శ్రీనివాసులు, వివిధ విభాగాల హెచ్ఒడిలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల వినూత్న నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు : వైసిపి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను మోసం చేసిందని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు విమర్శించారు. మున్సిపల్, కార్పొరేషన్ పరిధిలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనంగా రూ.26 వేలు అందజేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 3వ రోజుకు చేరింది. ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని వైఎంసిఏ గ్రౌండ్ నుంచి మద్రాస్ బస్టాండ్, వికెఆర్ సెంటర్, గాంధీబొమ్మ, పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహం సెంటర్, బోసుబొమ్మ సెంటర్ వరకు మున్సిపల్ కార్మికులు నిరసన ప్రదర్శన చేపట్టారు. సుమారుగా 500 మంది కార్పొరేషన్ పనిచేస్తున్న పలు విభాగాలకు చెందిన కార్మికులు తమ చెవిలో పువ్వులు పెట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తు ప్రదర్శన చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో కొన్ని ఏళ్ల నుంచి పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని టిడిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే అందరిని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. తమందరిని మోసం చేశారని విమర్శించారు. యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్, సిఐటియు నాయకులు పి సూర్యనారాయణ, డివైఎఫ్ఐ నాయకులు బీపీ నరసింహ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు సుజాతమ్మ, ఎ ఆశోక్, కామాక్షమ్మ, ఎమ్. శ్రీనివాసులు, లోకేష్, సుబ్బు, భాగ్యమ్మ, కొండమ్మ,షబ్బీర్,మరియన్న, బాలు, కృష్ణ, ముని మోహన్ బాబు, సురేంద్ర ఉన్నారు.

చెవిలో పూలుపెట్టుకుని నిరసన ప్రదర్శన చేస్తున్న కార్మికులు

వీఆర్ఎల నిరసన

నెల్లూరు : గ్రామ రెవెన్యూ సహాయకులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, నామినేటుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఎలుగా గుర్తించాలని, అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె. పెంచల నరసయ్య మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో అతి తక్కువ వేతనాలతో పనిచేసేది వీఆర్ఏలేనన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విఆర్ఏలకు 26,000 పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం గత ప్రభుత్వంలో పోరాడి సాధించుకున్న డిఎను రద్దు చేశార న్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం డిఎను రద్దుచేయడంతో ప్రస్తుతం రూ. 10,500 తీసుకుం టున్నారన్నారు. ఈ జీతంతో తమ కుటుంబాలు పోషించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీఆర్ఏలకు కనీస వేతనం 26,000 ఇవ్వాల ని డిమాండ్ చేశారు. ఎఒకు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దుర్గయ్య, భాస్కర్, నాయ కులు చంద్రమౌళి, సుబ్బయ్య, భాష, సీతమ్మ, సుమలత, సుందరయ్య, జనార్ధన్ పాల్గొన్నారు.



'ఒపిఎస్' పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ఉద్యోగులు రిటైర్మెంట్ అనంతరం పెన్షన్ అందుకోవడం వారి హక్కు అని, ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు సిపిఎస్ విధానం రద్దు చేసి ఒపిఎస్ విధానం అమలు చేసి తీర్మానం చేయాలని ఆల్ ఇండియా సేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ జాతీయ కౌన్సిల్ సమావేశం తీర్మానించింది. గురువారం పశ్చిమబెంగాల్‌లోని కలకత్తా నగరంలోని సమీర్ భట్టాచార్య మంచా సమావేశ మందిరంలో ఈ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలకు హాజరైన ఎన్‌జిఒ సంఘం జిల్లా నాయకులు మన్నేపల్లి పెంచలరావు, కోశాధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ హాజరైయ్యారు. ఎపియన్‌జిఒస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాసరావు, కెవి శివారెడ్డి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మృతులకు ఘన నివాళి

కందుకూరు : గత ఏడాది డిసెంబరు 28వ తేదీన నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఎనిమిది మంది టిడిపి కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆ దుర్ఘటన జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆ కార్యకర్తలను గుర్తు చేసుకుంటూ కందు కూరులోని పార్టీ కార్యాలయంలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వ హించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ,మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం గారు, పలు వురు నాయ కులు హాజరై నివాళి అర్పించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, సీనియర్ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బా రావు, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, రెబ్బవరపు మాల్యాద్రి, పొడపాటి మహేష్, చుండూరి శ్రీను , షేక్ సలాం, సవిడిబోయిన వెంకటకష్ణ, బద్దిపూడి శిఖామణి, మచ్చా మనోహర్, పున్నారావు ఉన్నారు.

హిమాలయ శిఖరంపై టిడిపి జెండా

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గం నుంచి ఇంటూరి నాగేశ్వరరావు అఖండ మెజారిటీతో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ హిమాలయ శిఖరంపై యువకులు జెండా ఎగురవేశారు. వలేటివారిపాలెం మండలం జడ్. ఉప్పలపాడు గ్రామానికి చెందిన సోమినేని నరేష్, సోమినేని మనోహర్, కోటపాటి శ్రీకాంత్ లు తెలుగుదేశం జెండాను ఎగురవేశారు. మంచి మనసున్న నాయకుడు ఇంటూరి నాగేశ్వరరావు , రాజకీయాల్లో హిమాలయాల అంత ఎత్తుకు ఎదగాలని... నియోజవర్గ యువత ఆయన వెంటే నడుస్తోందని వారు తెలిపారు.

ఈవిఎంల వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి- కందుకూరు : కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలల్లో జరిగిన రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషినరీ పనితీరు వివరించే కార్యక్రమం తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం జరిగింది. రాజకీయ పార్టీల నాయకులు టిఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో పోటీచేసిన పార్టీల ఎన్నికల గుర్తులతో పాటు పోటీ పడుతున్న అభ్యర్థి ముఖచిత్రం వి.వి.ప్యాటులలో చూడవచ్చు అని తెలిపారు. వైసిపి నాయకులు జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, సచివాలయం కన్వీనర్లు రావులకొల్లు బ్రహ్మానందం,షేక్ మహబూబ్ బాషా, పాశం కొండయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు. మాక్ పోలింగ్ నిర్వహించారు.ఇవియం పనితీరు పరిశీలించారు. తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలంలోని చేవూరు దగ్గర జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో యు వకుడు దుర్మరణంచెందిన సంఘటన గురువారం జరిగింది. ఒంగోలు దగ్గర చెరువు కొమ్ముపాలేనికి చెందిన మహేష్(32)ద్విచక్ర వాహనంపై కావలికి వెళ్తుండగా చేవూరు దగ్గర రాగానే రామాయపట్నం పోర్టు నుంచి వస్తున్న టిప్పరు తగలడంతో ప్రమాదం జరిగింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాములు తెలిపారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ఫైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం దుస్తులు పంపిణీ చేశారు. ఊరి బయట శివారు ప్రాంతాల్లో నివసి స్తున్న పేదలకు ఫైన్ ఫౌండేషన్ వారు దుస్తులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ ప్రెసిడెంట్ రహీం మాట్లాడారు. ఫైన్ ఫౌండేషన్ ప్రతినిధులు నయీమ్ భాష , వెంకటేశ్వర్లు, అబ్దుల్ నబీ, కరీముల్లా, డాక్టర్ రాయ్,పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్‌గా బాలకృష్ణ నియామకం

ప్రజాశక్తి -పొదలకూరు : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు పొదలకూరు పట్టణానికి చెందిన వైసిపి నాయకులు పి బాకృష్ణను బిట్-1 సచివాలయ కన్వీనర్‌గా నియమించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మంత్రికి కతజ్ఞతలు తెలిపారు. పలువురు వైసిపి నాయకులు, పట్టణ ప్రజలు, సచివాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

టిడిపిలోనే ముస్లిములకు రక్షణ : షరీఫ్

నెల్లూరు ప్రతినిధి : టిడిపి ప్రభుత్వంలోనే ముస్లిం, మైనార్టీలకు రక్షణ ఉంటుందని మాజీ శాసన మండలి స్పీకర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. గురువారం నగరంలోని జిపిఆర్ కళ్యాణ మండపంలో నెల్లూరు, నెల్లూరు రూరల్ నియోజవర్గాల ఆధ్వర్యంలో ముస్లిముల ఆత్మీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడారు. జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ , నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మాజీ మంత్రి పి. నారాయణ, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మైనార్టీ నాయకులు మౌలానా ముష్టాక్ అహ్మద్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, తాళ్లపాక అనురాధ, పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు మొయినుద్దీన్, నగర అధ్యక్షులు మామిడాల మధు, తదితరులు పాల్గొన్నారు

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి-నెల్లూరు : అంగన్‌వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేస్తున్న ఆందోళన గురువారం నాటికి 17వ రోజుకు చేరింది. నగరంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలకు సినీ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ సంఘీభావం తెలిపారు. ఇటీవల ఆందోళన చేస్తూ మృతిచెందిన అంగన్‌వాడీ వనమ్మ గుండెపోటుతో మృతిచెం దడంపై ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి 70వేల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం చేస్తున్న ఆందోళనలో పాల్గొని మానసిక ఒత్తిడితో అంగన్‌వాడీ కార్యకర్త చనిపోవడం బాధాకరమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలన్నారు. వెంటనే అంగన్‌వాడీల సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. ఇంకా అంగన్వాడీల సమ్మెకు మెడికల్ అండ్ హెల్త్ జిల్లా కార్యదర్శి షేక్ సంధాని భాష, ఐద్వా రూరల్ అధ్యక్షురాలు వరలక్ష్మి సీనియర్ నాయకులు అరిగెల రామమ్మ బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శంషాద్ తదితరులు శిబిరం వద్దకు వచ్చి వాళ్ళ సంపూర్ణ మద్దతును తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి నాగేశ్వర రావు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎ. కామాక్షమ్మ బి రజిని మల్లెమ్మ కల్పన రమాదేవి ఉష నాగభూషణమ్మ రత్నమ్మ శాంతి హారతి పాల్గొన్నారు.

ఉలవపాడు : అంగన్‌వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అన్నీ వర్తింపచేస్తున్నామని చెప్పి ఈరోజు ఒక దినపత్రికలో రాష్ట్ర ప్రభుత్వ మినిస్టర్స్ గ్రూప్ పేరుతో ప్రకటన చేయడం విడ్డూరంగా ఉందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం అంగన్‌వాడీల సమ్మె శిబిరంలో పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జీవీబీ కుమార్ లు మాట్లాడారు. అంగన్వాడీ ల ఆందోళన లో ప్రముఖ విద్యావేత్త మెహర్ అలీ, ప్రాజెక్టు లీడర్లు సి. హెచ్ .ఇందిరావతి,వాకా. లతారెడ్డి,ఎస్.కె. పద్మజ,బీ. మార్తమ్మ, సెక్టార్ లీడర్స్ డి. రమాదేవి,జీ.ఆదిలక్ష్మి, నాగమణి, ఎం.పద్మ,పర్రె. తిరుపతమ్మ, కష్ణ కుమారి, గీత,కె. శైలజ, ప్రశాంతి, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

కందుకూరు : జిల్లాలో చనిపోయిన అంగన్‌వాడీ కార్యకర్త ఇండ్ల వనమ్మకు కందుకూరు ప్రాజెక్టు వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరంలో సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమానికి కందుకూరు ప్రాజెక్టు నాయకులు రాజేశ్వరి,సరస్వతి, ప్రభావతి నాయకత్వం వహించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించే వరకూ పోరాడతామని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. కందుకూరు సిఐటియు నాయకులు ఎస్ ఏ గౌస్, ఉలవపాడు సిఐటియు నాయకులు జీవీ వి కుమార్ పాల్గొన్నారు.

ఉలవపాడులో..

కందుకూరులో..

నెల్లూరులో..

కాంగ్రెస్ సేవాదళ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నెల్లూరు : స్థానిక ఇందిరాభవన్‌లో అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం, వందేళ్ల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆదేశాలతో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సి.వి.శేషారెడ్డి హాజరయ్యారు. సేవాదళ్ అధ్యక్షులు కొండా అనిల్‌కుమార్ అధ్యక్షత వహించారు. తొలుత అఖిలభారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం సివి శేషారెడ్డి కాంగ్రెస్ పార్టీ దేశానికి రాష్ట్రానికి, జిల్లాకు చేసిన అభివద్ధిని గుర్తు చేశారు. డిసిసి ఉపాధ్యక్షులు తలారి.బాల సుధాకర్,నగర అధ్యక్షుడు షేక్.ఫయాజ్, యుత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పర్తి.గణేష్ బాబు,ఎన్.ఎస్.యు.ఐ.అధ్యక్షుడు రాజా, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నం.లతా రెడ్డి ఉన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

వేతన బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ఎపి గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికుల బకాయి జీతాలు చెల్లించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి గడ్డం నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉండే అనేక పంచాయతీలలో పంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్న వారికి దాదాపు 7 నుంచి 11 నెల వరకు జీతాలు బకాయిలు ఉన్నాయన్నారు. జీతాలు చెల్లించాలని అడిగితే కార్మికులను బెదిరించి, పనుల నుండి తొలగించడం దుర్మార్గవన్నారు. ఇప్పటికైనా వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం కలెక్టరేట్ ఏవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పంచాయతీ కార్మికులు ఇ బాబు, రత్నమ్మ, సువార్తమ్మ, ప్రభాకర్, శ్రీనివాసులు, వెంకటమ్మ, పాపమ్మ, సువార్తమ్మ, బాల సౌరమ్మ, వెంకటయ్య, యోహాను రోసమ్మ పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని పెదపవనికి చెందిన కోటుపల్లి వెంకట రమేష్‌బాబు,ప్రమీల కుమారుడు వెంకట అఖిల్, వెంకట సాయి హర్షిత వివాహం గురువారం జరిగింది. టిడిపి నేత నాగేశ్వరరావు హాజరై నూతన వధువరులను ఆశీర్వదిం చారు. మాజీ ఎంపిపి గూడూరి కల్పన,పెదపవని గ్రామ టిడిపి అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య,టిడిపి నాయకులు సయ్యద్ రఫి,పఠాన్ హిదయతుల్లా, పొడపాటి మహేష్, దనుము మధు ఉన్నారు.

ఇంటింటా ప్రచారం

లింగసముద్రం : లింగసముద్రం పంచాయితీలోని వడ్డిపాలెం,గోపాల్ నగర్‌లో మూడో రోజు బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం గురువారం జరిగింది.ఈ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వంరావు మాట్లాడు తూ కందుకూరు నియోజకవర్గం ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ గ్యారెంటీ ఇస్తుందని పేర్కొన్నారు. విశ్వనాథపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు,గ్రామపార్టీ అధ్యక్షులు గాలంకి ప్రసాద్,టిడిపి మండల ప్రధానకార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి,టిడిపి నాయకులు బింకం శేషయ్య, చిరుతోటి బాల కోటయ్య, అడపా రంగయ్య,కిలారి రమణయ్య,నీలం బ్రహ్మారెడ్డి ఉన్నారు.

ఒవెల్ పాఠశాలలో

ఘనంగా 'గెలాక్సీ ఎక్స్ పో'

ప్రజాశక్తి -నెల్లూరు : నెల్లూరు నగరంలోని 11వ డివిజన్ సరస్వతి నగర్ ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో గురువారం సైన్స్ లాంచర్ -2 గెలాక్సీ ఎక్స్ పో 2023 - 24 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓవెల్ పాఠశాలల సి.ఎం.డి .ఆర్ వేణు, సిఇఒఆర్ ప్రమీల, జిఎం మహదేవ్ , ఈడి బాలు, డిజిఎం శ్రీనివాస్ పాల్గొన్నారు. సిఇఒ ప్రమీల మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యత దాని ఉపయోగాలు తెలుసుకోవడమే ఈ సైన్స్ ఫెయిర్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ యు. రమణయ్య నాయుడు మాట్లాడుతూ సైన్స్ మన నిత్య జీవితంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేనిజీవితాన్ని ఊహించలేమ న్నారు. విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో భాగంగా విద్యార్థులు చంద్రయాన్-3,రైన్ డిటెక్టర్, సునామీ ఎఫెక్ట్ ,హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్లాంట్, సోలార్ అండ్ లూనార్ ఎక్లిప్స్ , హైడ్రాలిక్ క్రేన్, బ్లడ్ టెస్ట్ , ఎసిటిలిన్ గ్యాస్ ప్రిపరేషన్, ప్రొడక్షన్ ఆఫ్ హైడ్రోజన్ గ్యాస్ వంటి వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. ప్రైమరీ ఇన్‌ఛార్జి ఎం .రమాదేవి హై స్కూల్ ఇన్‌ఛార్జి ప్రసాద్ రెడ్డి , సైన్స్ కన్వీనర్ రామారావు, కొ -కన్వీనర్ విజయనిర్మల ఏ.జీ.ఎం. సునీల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యా యులు, తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ యు. రమణయ్య నాయుడు కతజ్ఞతలు తెలిపారు.



బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్ కమిటీ సభ్యులుగా వెంకటేశ్వర్లు

పొదలకూరు : జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం సెలక్షన్ బోర్డు సభ్యులుగా పొదలకూరు అమరావతి పిఇటిగా పని చేస్తున్న సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు చాగలేటి వెంకటేశ్వర్లును ఎంపిక చేశారు. ఇటీవల రాష్ట్ర బాల్ బ్యాడ్మి ంటన్ సంఘం జిల్లా కమిటీని ముగ్గురు సభ్యులతో ఎంపిక చేసింది. అందులో వెంకటేశ్వర్లుకి చోటు కల్పించారు. జిల్లాలో స్థానం కల్పించడంపై వెంకటేశ్వర్లును అమరావతి స్కూల్ యాజమాన్యం కె సురేష్,ఉపాధ్యాయులు, మిత్రులు అభినందించారు.

బెదిరింపుపై కేసు నమోదు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : పారుదల కాలువ విషయంలో దౌర్జన్యం చేసిన ఘటనపై ఫిర్యాదు అందినట్లు పోలీసులు గురువారం పోలీసులు తెలిపారు. తోటపల్లిగూడూరు మండలం వరిగొండ గ్రామానికి చెందిన ఏపూరు వెంకట రమణయ్య అయన కుమారుడు రాజ్ కష్ణ తమ పొలం పక్క రైతు ఎల్లసిరి వెంకటేశ్వర్లు పొలానికి సాగునీరు పారుదల లేకుండా అడ్డుకొన్నారు. ఈ విషయమై ప్రశ్నించిన రైతు వెంకటేశ్వర్లుపై వెంకట రమణయ్య, రాజ్ కష్ణలు దౌర్జన్యానికి పాల్పడి బెదిరిం పులకు పాల్ప డుతున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

'అవెన్యూ'లో నావెల్ యూనిట్ ప్రారంభం

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : నెల్లూరులోని ప్రశాంతి నగర్, బ్రహ్మానందపురంలోని అవెన్యూస్ సీనియర్ సెకండరీ స్కూల్లో గురువారం నావెల్ యూనిట్ ప్రారంభోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ పెనుబల్లి బల్లి కష్ణ చైతన్య అధ్యక్షత వహించారు ముఖ్యఅతిగా నావెల్ యూనిట్ నెల్లూరు కామాండిగ్ ఆఫీసర్ లెఫ్ట్ నెట్ వినయ్ రామచంద్రన్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు 50 క్యాడెట్లతో కూడిన యూనిట్ ఏర్పాటు చేసేందకు అనుమతిచ్చినట్లు తెలిపారు. ఈ విద్యా సంవ త్సరంలో 35 క్యాడెట్లను ఎంపిక చేసుకోవచ్చన్నారు. కరస్పాండెంట్ పెనుబల్లి కష్ణ చైతన్య మాట్లాడుతూ నావెల్ యూనిట్ పాఠశాలకు రావడం సంతోష కరమన్నారు. నావెల్ యూనిట్ కేర్ టేకర్ వెంకటాద్రి స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 31వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో పలు అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలకు వచ్చిన ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో టైలర్స్ కాలనీకి చెందిన 50 టిడిపి కుటుంబాలు వైసిపిలో చేరాయి. గురువారం 31వ డివిజన్‌లోని టైలర్స్ కాలనీలో ఆ డివిజన్ నాయకులు నాయబ్ రసూల్, ఖాదర్ మస్తాన్ ఆధ్వర్యంలో ఎంపిఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి కండువా కప్పుకున్నారు. నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, 31వ డివిజన్ ఇంచార్జీలు చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, టీవీఎస్ కమల్, బోయిల్ల ఆదిరెడ్డి, ఐరెడ్డి సుబ్బారెడ్డి ఉన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితా

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : తుది ఓటర్ల జాబితా - 2024 విడుదల తేదీని కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించిందని, పారదర్శకంగా పని చేసిఅర్హులైన ఓటర్లందరినీ జాబితాలో చేర్చేందుకు కషి చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. ఎన్నికల విభాగం సిబ్బందితో సమీక్షను డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించారు.

సుబ్బారావుకు సిపిఎం నివాళి

కందుకూరు : కందుకూరు సుందరయ్య నగర్ సిపిఎం పార్టీ సభ్యులు బాండ్ల శ్రీను తండ్రి బండ్ల బండ్ల సుబ్బారావు అనారోగ్యంతో గురువారం చనిపోయారు. అయన మృతదేహంపై సిపిఎం పార్టీ నాయకుడు డి రామ్మూర్తి పూలమాలవేసి నివళులర్పించారు. ఈకార్యక్రంలో సిపిఎం నాయకులు ఎస్ ఎ గౌస్, ఎస్.కె మున్వర్ సుల్తానా, టి వెంకట్రావు, ఎస్.కె మల్లిక, ఎం పద్మ ,ఎస్ పవన్ కుమార్, ఎస్కే అస్మా పాల్గోని సంతాపం తెలిపారు.

పార్కు అభివృద్ధికి కృషి : కమిషనర్

నెల్లూరు సిటీ : మిచౌంగ్ తుపాన్ కారణంగా నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ లో దెబ్బతిన్న ఆట వస్తువులు, వాకింగ్ ట్రాక్, ఇతర సౌ కర్యాలను వేగవంతంగా పునరుద్ధరించి సంద ర్శకులకు అందుబాటులోకి తేవాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశిం చారు. అధికారులతో కలిసి పిల్లల పార్కును కమిషనర్ గురువారం పరి శీలించారు. ఆయన వెంట నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, ఆరోగ్యశాఖ డాక్టర్ వెంకట రమణ, టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ దేవీ కుమారీ పాల్గొన్నారు.

జి.ఒనెం.512ను రద్దు చేయాలి

ప్రజాశక్తి- కావలి:న్యాయ వాదులు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కోర్టు సముదాయం ఎదుట రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రభుత్వం వారు తీసుకొచ్చిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు వ్యతిరేకంగా, జి.ఒ.నెం.512 ను రద్దుచేయాలని న్యాయవాదులు కోర్టు సముదాయం ఎదుట రిలే నిరాహారదీక్ష చేపట్టారు. అదే విధంగా ఏ.పి.ల్యాండు టైటిల్ యాక్టు-27 వెంటనే రద్దు చేయాలని గత నెల నుంచి కోర్టు విధులు బహిష్కరణ చేస్తూ తమ నిరసనను తెలియజేశారు. అదేవిధంగా ఈ యాక్టు పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని ఈ రిలే నిరాహారదీక్ష కార్యక్రమంలో న్యాయ వాదులు విరివిగా పాల్గొని తమ నిరసనను తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ ఎం.జయ ప్రకాష్, న్యాయవాదులు జి.రాజేంద్ర వర ప్రసాద్, జగన్ మోహన్ రావు, మల్లిఖార్జున, సాయి ప్రసాద్, సి.హెచ్.సునీల్ బాబు, సి. హెచ్.రమేష్ , ఎస్.వి.రాజేంద్ర ప్రసాద్, పిఎస్ మూర్తి, అభిషేక్,, రమణారెడ్డి, రాఘవ, ఇంతియాజ్, సూర్య, శ్రీ కాంత్, కొండయ్య, వి.పరమేశ్వర్, యువ న్యాయ వాదులు పాల్గొన్నారు.స్థాయికి ఎదగడానికి కషి చేస్తున్న మాలకొండా రెడ్డి అభినందనీయు డయ్యారని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన రాష్ట్ర నాయకులు పోట్లూరి లక్ష్మయ్య, జయంపు కనకయ్య, కత్తి పద్మ, చేవురి పద్మ, గిరిజనులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే 'కాకర్ల' ధ్యేయం

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండల కేంద్రంలోని సాయిబాబా గుడి సమీపంలో కాకర్ల ట్రస్ట్ వారు గురువారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆంధ్రా శివరామిరెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ లింగం మాలకొండయ్య, పోద మాధవరావు వార్డ్ మెంబర్ సుంకర రాధాకష్ణ టిడిపి మాజీ ఉపసర్పంచ్ పేరేచర్ల శ్రీనివాసులు, పెదవెంగయ్య, తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని 8 మండలాల్లో కోట్లాది రూపాయల ఖర్చుపెట్టి పేద ప్రజల ఆరోగ్యానికి, అన్న క్యాంటీన్ల ద్వారా పేద ప్రజల ఆకలి తీర్చేందుకు పెద్దపీట వేస్తున్న కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ సేవలను పేద ప్రజలు అభినందించారు.

వైద్యపరీక్షలు చేస్తున్న దృశ్యం

టిడిపి అధికారంలోకి రావడం ఖాయం

ప్రజాశక్తి-కలిగిరి :20 24 లో జనసేన, టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు, జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ రెడ్డి తెలిపారు. కలిగిరి లో శ్రీసాయి దత్త ఫర్నిచర్ అధినేత నీలి ఓబయ్య, మండల అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జనసేనలో గురువారం భారీగా చేరికలు జరిగాయి. పంచాయతీ2 వార్డు సభ్యురాలు భర్త ఎన్,రవి కూడా జనసేనలో చేరారు. కార్యక్రమంలో భాగంగా జనసేన రాష్ట్ర అధ్యక్షులు ఆమంచి స్వాములు, బొల్లినేని, మనుక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని ఇసుక, లిక్కర్ మాఫియా జరుగుతుందని విమర్శించారు, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు.సైకో జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ప్రజలు అధికారంలో నుంచి దించడం ఖాయమన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఎవరు పోటీ చేసిన కలిసికట్టుగా అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు విజయలక్ష్మి, కీర్తన, అర్చన ఉదయగిరి మాజీ ఉన్ మార్కెటింగ్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, చెంచల్ బాబు యాదవ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

మున్సిపల్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి రూరల్:రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా ఈ రోజు కావలిలో మూడు రోజులుగా మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ వారి నాయకులతో కలిసి మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక దీక్షల్లో, ర్యాలీలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి పట్టించుకోకపోవడం దారుణం. నాడు మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తానన్నారు. నేడు ఆ హామీని అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, పబ్లిక్ హెల్త్ కార్మికులను అవుట్ సోర్సింగ్ లో చేర్చాలని, పెన్షన్ విధానం అమలు చేయాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు పోజ్ఞా రాజు, ప్రధాన కార్యదర్శి, ఆర్గనైజర్ తిరుమలశెట్టి సుధీర్, కావలి అఫీసర్ ప్రతినిధి రవితేజ, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్, నాయకులు పసుపులేటి శ్రీను, సత్యం, మల్లి, శరత్, జాన్ ప్రభాకర్, మురళి, శ్రీను, జానీ, రూరల్ వెంకయ్య పాల్గొన్నారు.

జెఎల్‌ఎంలను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి:జెఎల్ఎం గ్రేడ్ 2 సిబ్బందిని ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని యువజన రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.శివప్రసాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పువ్వులపల్లి సుందరయ్య భవనంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జె ఎల్ ఎం గ్రేడ్ 2 ఉదయగిరి సబ్ డివిజన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కె.అంకయ్య అధ్యక్షత ప్రారంభమైంది. ముఖ్యులుగా శివప్రసాద్ పాల్గొని మాట్లాడారు. జెఎల్ఎం లో గ్రేడ్‌లు లను ప్రమోషన్ డిక్లరేషన్ చేసి వారిని సర్వీస్‌ని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. వారిని ఎపిఎస్ డిసిఎల్ ఉద్యోగులు గా గుర్తించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ముఖ్యంగా సచివాలయంలో తీసు వేసే విధానాన్ని రద్దు చేసి ఎక్కడైనా తీసుకు వేసే అవకాశాన్ని కల్పించాలన్నారు. వారికి అన్ని రకాల సెలవులు వర్తింప చేయాలన్నారు. ముందుగా అంగన్‌వాడీలకు సంఘీభావం తెలిపి వారి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు అండగా ఉంటామన్నారు. వారి న్యాయమైన కోర్కెలను తక్షణమే ప్రభుత్వం అమలు చేయాలని ఇంతవరకు జరిగిన చర్చలు విఫలం కావడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో విజయ్ రామిరెడ్డి, వై రమణారెడ్డి, రమణయ్య, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న దృశ్యం

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయండి అదేవిధంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా పనిచేయాలని, ఆత్మకూరు ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ అభివృద్ధి వారి కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా కూడా అనే సమస్యలను సహాయంతో పరిష్కరించవలసిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రజల సమస్యలు మన సమస్యలుగా భావించి వారి సమస్యలు పరిష్కారానికి అధికారులు పనిచేయాలని అధికారులకు సర్పంచులకు , ఎంపీటీసీలకు సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి , మన శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి వాళ్ళు ప్రవేశపెట్టిన పథకాలన్ని ప్రజల్లోకి మనం తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. మనం చేస్తున్నా కాబట్టి ప్రతి ఒక్కరికి తెలియజేయవచ్చని అన్నారు. మనం చేసింది ప్రజలకు వివరించి , ఎలక్షన్లలో ప్రత్యర్థి ఉండే విధంగా చేసుకోవాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా, స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. అనంతరం జెడ్పీటీసీ ఆత్మకూరు సొసైటీ చైర్మన్ ఎస్వీవీ వెంకటరమణ సానా వేణుగోపాల్ రెడ్డి , బట్టేపాడు సొసైటీ చైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జి. ప్రభావతి, ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, తహశీల్దార్ జగదీష్, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

కావలిరూరల్‌లో

ఇందుకూరుపేటలో

ప్రజాశక్తి కావలి - రూరల్

రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేపట్టిన నిరవధిక సమ్మె సందర్భంగా కావలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ముందుగా సంఘం మండలానికి చెందిన అంగన్వాడి వర్కర్ ఇండ్ల వనమ్మ మతికి శిబిరం వద్ద సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు, హెల్పర్లు చెవిలో పూలు పెట్టుకొని వినూత్న నిరసన తెలిపారు. ఈ దీక్షా శిబిరంలో ఆ సంఘం గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, సిఐటియు నాయకులు కె.నరహరి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తుమ్మల వెంకయ్య, యుటిఎఫ్ నాయకురాలు బి శ్రీదేవి, పాల్గొని మాట్లాడారు. అంగనవాడీలు చేపట్టిన సమ్మె 17వ రోజుకు చేరిందన్నారు. 17 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తుంటే అంగన్వాడీ మహిళలు రోడ్లెక్కి ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా చర్చలు పేరుతో కాలయాపన చేయడం ప్రభుత్వానికి తగదన్నారు. వారి డిమాండ్లు పరిష్కరించకపోవడం ఆశ్చర్యకరమైన విషయమని అన్నారు. దీక్షలో పి మజున, డి రాజేశ్వరి, ఎం శ్రావణి, ఎం కళ్యాణి, ఐ సులోచన, వి రాజ్ కుమారి, ఎన్ చెన్నమ్మ, ఎం మాధవి, ఐ లక్ష్మి, కే కవిత, పాల్గొన్నారు. రఘురామమ్మ, సుభాషిణి, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు టిడిపి మద్దతు

ప్రజాశక్తి-ఉదయగిరి

16వ రోజు నిరసన కార్యక్రమంకు తెలుగుదేశం పార్టీ స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు. మాట తప్పను మడమ తిప్పను అన్న జగన్ హామీలో అమలుపరచడంలో మడమతిప్పరని మాట తప్పారని ఎద్దేవా చేశారు. అదేవిధంగా అంగన్వాడీ కార్యకర్తలకు జీతాలు పెంచుతానని మాట ఇచ్చి తప్పారన్నారు. రానున్నది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే అంగన్వాడి కార్యకర్తలు సమస్యలు తీరుస్తారని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చెంచల బాబు యాదవ్, మాజీ ఎఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు బయన్న మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు, మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, యువ నాయకులు సందాని మహబూబ్ బాషా, రాజా, జనసేన పార్టీ నాయకులు రవి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి ఇందుకూరుపేట

ఆత్మకూరులో

ఉదయగిరిలో

అంగన్‌వాడీ వర్కర్స్ సమ్మెలో భాగంగా 17వ రోజు తహశీల్దార్ కార్యాలయంలో అంగన్వాడీ వర్కర్లు నిరసన బాట పట్టారు. ఈ సందర్భంగా ఇండ్ల వనమ్మ ఫొటోకు పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇండ్ల వనమ్మ మతికి మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. అంగన్‌వాడీలకు సంఘీభావం తెలిపేందుకు తోటపల్లి గూడూరు సిఐటియు నాయకులు వేగూరు వెంకయ్య విచ్చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడారు.కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, జిల్లా ఆటో యూనియన్ కార్యదర్శి మారుబోయిన రాజా, సిఐటి నాయకులు అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం తీరుతో చర్చలు మళ్లీ విఫలమయ్యాయి. పెరుగుతున్న ధరలతో బతకలేకపోతున్నాం. జీతాలు. అంటూ గత 17 రోజుల నుంచి నిరవధిక సమ్మెలో అంగన్వాడీలు ఘోషిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించకుండా వాయిదాలు వేయడం మంచి పద్ధతి కాదని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై సుజాత, రెహనా బేగంలు అన్నారు. గురువారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న నిరోధక సమ్మెలో వారికి మద్దతు పలికి సమ్మెలో పాల్గొన్నారు. ముందుగా గుండెపోటు తో మతి చెందిన అంగన్వాడి వర్కర్ ఇండ్ల వనమ్మ చిత్రపటానికి పూలమాలలు సంతాపం తెలియజేశారు. అనంతరం రెహనా బేగం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికి నాలుగు సార్లు చర్చలకు పిలిచారు. కానీ ఆ చర్చల్లో ఎలాంటి ఫలితం లేదన్నారు. సమ్మెలో పాల్గొన్నటువంటి అనేకమంది వర్కర్లు హెల్పర్లు మానసిక వేదనకు గురవుతూ ఉన్నారు. అంగన్‌వాడీ వర్కర్ ఆలోచనలు గురై వనమ్మ గుండెపోటుకు గురై మరణించారు. వనమ్మకు ఎక్స్‌గ్రేషియా 10 లక్షలు ప్రకటించాలని మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఉపాధ్యక్షురాలు ఎల్‌వి శేషమ్మ, పి రాధమ్మ, డేవిడ్ రాజు, గంటా లక్ష్మీపతి, గద్దర్ బాబు, రమణమ్మ, విజయమ్మ, జమీల, శ్రీదేవి, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కావలిరూరల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-కావలిరూరల్

రూరల్ మున్సిపల్ కార్మికుల ప్రధానమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె నేడు మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పట్టణంలో కార్మికులు చెవిలో పూలు పెట్టుకొని మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రదర్శనగా బయలుదేరి బిపిఎస్ సెంటర్, ఉదయగిరి సెంటర్, మీదుగా కోర్టు సెంటర్, మార్కెట్ సెంటర్, నుంచి మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన పర్మినెంట్ హామీ నేటికి అమలు చేయలేదన్నారు. అమలు చేయకపోగా ఆక్వాస్ విధానం తీసుకొచ్చి కార్మికులపై పని భారాన్ని పెంచారన్నారు. కార్మికులు నడ్డి విరిగే విధంగా పనులు చేయిస్తున్నారని పనికి తగిన వేతనం ఇవ్వడం లేదని కరోనా కష్టకాలంలో కూడా కార్మికులు ప్రాణాలను ఫణంగా పెట్టి పనులు చేశారన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి వీరి గోడు పట్టడం లేదన్నారు. ఎన్నో సందర్భాల్లో ప్రభుత్వం దష్టికి తీసుకుపోయినప్పటికీ ఇప్పటికీ డిమాండ్లు పరిష్కారం కాలేదన్నారు. విధి లేని పరిస్థితుల్లో సమ్మెబాట పట్టారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్మికులను పర్మినెంట్ చేయాలని, డైలీ కార్మికులను అవుట్‌సోర్సింగ్ లో చేర్చాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు పెన్షన్ విధానం అమలు చేయాలని, 62 సంవత్సరాలు సర్వీస్ వయసు పెంచాలని, ఇంకా తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు .పరిష్కరించేంత వరకు అయిపోరాటం కొనసాగుతుందని తెలిపారు. జనసేన పార్టీ నాయకులు అలహరి సుధాకర్, సాయి, ఋషి ,పాల్గొని వారి మద్దతును తెలిపారు.కార్యక్రమంలో యూనియన్ నాయకులు తురక సీనయ్య, బిడదల మహేష్, ఒంగోలు రమేష్, కె.బాబు, ఎన్ క్రాంతి, భాస్కర్, మహిళా నాయకులు రాజ్యలక్ష్మి, చిన్నమ్మ ,రాజేశ్వరి, అనురాధ, నారాయణమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

- ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

చాలీచాలని జీతాలతో దుర్భర జీవితాలు కడుపుతున్న మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచి వారి జీవితాలను బాగు చేయాలని ఆత్మకూరు వార్డ్ కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట మూడు రోజులుగా సమస్యలు పరిష్కరించాలని నిరోధక సమ్మె చేస్తుండడంతో వారికి మద్దతుగా కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కరోనా టైంలో కూడా పారిశుధ్యాన్ని ప్రజలకు ఎలాంటి నోటు లేకుండా పట్టణాన్ని సుందరవదనంగా తీర్చిదిద్దిన కార్మికులకు వారి సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రిమీద ఉందన్నారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేంద్ర, రిజ్వాన్, గురవయ్య, రూబిన్ పాల్గొన్నారు.

ఆత్మకూరులో నిరసన దీక్షలో నాయకులు

నూతన గృహ ప్రవేశ వేడుకల్లో ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :ఆత్మకూరు ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ మస్తానయ్య నూతన గృహ ప్రవేశ వేడుకల్లో ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరై వారి కుటుంబ సభ్యులకు శుభాభినందనలు తెలిపారు.ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో డాక్టర్ మస్తానయ్య నూతన గహానికి ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో హాజరైన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి డాక్టర్ మస్తానయ్య కుటుంబసభ్యులు సాదర స్వాగతం పలికారు.ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ చిన్న పిల్లల వైద్యనిపుణులుగా డాక్టర్ మస్తానయ్యకు మంచి పేరు ఉందన్నారు. నూతన గృహనిర్మాణం పూర్తి చేసుకున్న వారికి, కుటుంబసభ్యులకు అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జేసి ఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనం దరెడ్డి, ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, నాగులపాటి ప్రతాప్ రెడ్డి, డాక్టర్ కె వి శ్రావణ్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, డాక్టర్లు ప్రణీత్, శివ శంకర్, బాలాజీ , ప్రవీణ్, కొరిసిపాటి హరి కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎలను సన్మానిస్తున్న నాయకులు

రహదారి నిబంధనలు పాటించండి

ప్రజాశక్తి-మర్రిపాడు

నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై ఆత్మకూరు మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాములు తనిఖీలు చేపట్టారు. వాహనాలు నడిపేటప్పుడు సంబంధిత ధ్రుపత్రాలను వెంట పెట్టుకోవాలని , ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడిపిన కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. రోడ్లపై మంచు విపరీతంగా ఉన్నందున వాహనదారులు జాగ్రత్త పాటించాలని సూచించారు. అధిక బరువుతో వెళుతున్న వాహనాలకు, సరైన ధ్రువపత్రాలు లేని వారికి అపరాధ రుసుం విధించారు.

ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం, కొండ బిట్రగుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి ,ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆరవ రాధాకష్ణ, ఆలయ ధర్మ కర్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ రామ్ మాల్యాద్రి మాట్లాడుతూ శ్రీబిల్వకూట క్షేత్ర శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు మూడు నెలలు కానుకల మొత్తం. 12,58,551/- రూపాయలు వచ్చిందని, లెక్కింపు కార్యక్రమాన్ని భక్తులు, ధర్మకర్త మండలి సభ్యులు, గ్రామస్తులకు నిర్వహించారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్మ సభ్యులు, భక్తులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దేవసేనమ్మ

పంటల నీటి విడుదలపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: మండలంలోని మురుగళ్ల, కనుపూరుపల్లి గ్రామాలలో సోమశిల ప్రాజెక్టు ద్వారా గంటలకు నీటి విడుదల పంటలలో ముఖ్యంగా వరిలో పొదుపుగా నీటిని వాడుకోవడం, వరి జనవరి 15వ తేదీ లోపల పూర్తి చేసుకోవాలనే విషయంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి. దేవసేనమ్మ విచ్చేసి మాట్లాడుతూ వరి నాట్లు జనవరి లోపు పూర్తి చేసుకోవాలన్నారు. ముందుగా కుదురుకు 66 మొక్కలు ఉండేటట్లు ఎరువులు 25 శాతం అధికంగా వేసుకోవాలన్నారు. వరి వివిధ దశలను నీటి యాజమాన్యపు గురించి వివరించారు. వరిలో పురుగుల గురించి అవగాహన కల్పించారు. సోమశిల ప్రాజెక్టు జె ఈ కొండారెడ్డి బుల్‌కింద ఏప్రిల్ వరకు నీటిని అందిస్తున్నాయని రైతులు పొదుపుగా వాడి సాగు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారి కిషోర్ బాబు, మండలం లోని అన్ని ఆర్‌బికెల పరిధిలో అన్ని ఎరువులు అందు బాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మురగళ్ల ఆర్‌బికె, బిపిఎ , మురగళ్ల, కనకూరుపల్లి రైతులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడలకు కానిస్టేబుల్ కుమారులు ఎంపిక

ప్రజాశక్తి-సీతారామపురం

ఈనెల 31వ తేదీన ఢిల్లీలో జరుగుతున్న 67వ జాతీయ స్విమ్మింగ్ పోటీలకు నెల్లూరు నగరంలో ట్రాఫిక్ విభాగం లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ పామనబోయిన చెన్నయ్య కుమారులు రవిచంద్ర, మణికంఠలు ఎంపికయ్యారు. చెన్నయ్య సొంత ఊరు సీతారాంపురం గ్రామంలోని ప్రజలు, బంధువులు ఆనందాన్ని వ్యక్తపరిచారు. జిల్లా స్థాయి పోటీలో పాల్గొని బంగారు పతకాలు సాధించిన వీరు ఈనెల 31వ తేదీన ఢిల్లీలో జరుగుతున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని జాతీయస్థాయిలో కూడా ప్రతిభ కనబరచి సొంత ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని చెన్నయ్య కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు మాట్లాడుతూ మా పిల్లలు ఈ స్థాయికి రావడానికి కారణమైన ఆక్వాటిక్ అసోసియేషన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.సనత్ కుమార్, కోచ్ డి.నాగరాజుకి ధన్యవాదాలు తెలిపారు.

ప్రజా దీవెన యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరిబాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ ప్రజా దీవెన యాత్రను ఎస్‌సి కాలనీ నుంచి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు ప్రారంభించారు. గురువారం ఆయన మాట్లాడుతూ 2024లో జరిగే ఎన్నికలలో టిడిపి ప్రభుత్వం రావాలి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని వైసిపి రాక్షస పాలనను వివరిస్తూ ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికి రాక్షస పాలనతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులకు గురవుతు న్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు గెలిపించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. చెంచల బాబు యాదవ్ మాట్లాడారు. కార్యక్ర మంలో మండల అధ్యక్షులు బయన్న, బొజ్జ నరసింహులు, రియాజ్, రాజ నరసింహులు, సందాని, నాయకులు పులిసందాని, మా బాషా, తదితరులు పాల్గొన్నారు.

గంధ మహోత్సవానికి పసుపులేటి విరాళం...

ప్రజాశక్తి-కావలి.: కావలి వైకుంఠపురం లోని శ్రీ నాగూర్ మీరా స్వాముల వారి గంధమహోత్సవానికి పసుపులేటి సుధాకర్ రూ.50. వేలు విరాళం ప్రకటించారు. వచ్చే నెల ఐదవ తేదీన జరగనున్న గంధ మహోత్సవానికి గంధ మహోత్సవ నిర్వాహకులు పసుపులేటి సుధాకర్ ని ఆహ్వానించారు. ఈసందర్భంగా గంధ మహోత్సవం కోసం 50 వేల విరాళాన్ని అందిస్తానని పసుపులేటి సుధాకర్ హామీ ఇచ్చారు. నాగూర్ మీరా స్వాముల వారి ఆశీస్సులు కావలి ప్రజలపై ఉండాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-బిట్రగుంట

రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై నెల్లూరులోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బోగోలు మండలం, కప్పరాళ్ల తిప్ప గ్రామానికి చెందిన బొచ్చు రమేష్ కుటుంబ సభ్యులకు పసుపులేటి సుధాకర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ సహకారంతో ఆయన సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు గురువారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పి.ఎస్, ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు పసుపులేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పి.ఎస్, ఆర్ చారి ట్రబుల్ ట్రస్ట్ సహకారంతో కావలి నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని, రోడ్డు ప్రమాదంలో గాయపడిన రమేష్ త్వరలో కోలుకోవాలని ఆకాంక్షిస్తు న్నామని తెలిపారు. కార్యక్రమంలో పి.ఎస్, ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, ప్రత్యూష ,కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణం వెంగళరావు నగర్ నివాసులైన అలివేలమ్మలి వారి తండ్రి గారైన కీ శే పసుపులేటి. పెదజనార్ధనరావు జ్ఞాపకార్థంగా పట్టణంలోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో గురువారం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, భోజనం ప్యాకెట్లు వితరణ చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విశ్రాంత బి సి వెల్ఫేర్ ఆఫీ సర్ మరియు వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్ భాషా, నేటి దాత అలివేలమ్మ వారి స్నేహితులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేటి అతిథి షేక్ ఖాదర్ భాషా మాట్లాడుతూ అలివేలమ్మ వారి తండ్రి గారైన పెద్ద జనార్ధనరావు పేరు మీద పేదలకు దుప్పట్లు, భోజనం ప్యాకెట్లు వితరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.

ఆదరణ కేంద్రంలో ప్రజాశక్తి బిట్రగుంట:.అల్లూరు సాధ్య మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గురువారం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణకేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి దుప్పట్లను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ రోహిత్ ,శివరాజ్ మాట్లాడుతూ అనాదలకు సాధ్య మినిస్ట్రీస్ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, అందులో బాగంగా గురువారం ఆదరణ కేంద్రంలో దుప్పట్లు, అన్నదానం చేయడం జరిగిందన్నారు. కడుపున పుట్టిన పిల్లలే పట్టించుకోని ఈ రోజుల్లో అనాధలను అభాగ్యులను అనారోగ్యంతో బాధపడుతున్న వారిని డాక్టర్ సింహాద్రి వారికి హక్కున చేర్చుకొని వారికి చేస్తున్న సేవలు మరువలేనివని ,ఆయన్ని ఆదర్శంగా తీసుకొని, ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రేటరీ నిఖిల్ ఆశాలత, నితీశ్ ,పాస్టర్ సామ్యూల్ ,ప్రభాకర్ ,ఆదరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు ,తదితరులు పోల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి- కావలి పీజీ సెంటర్ అటవీ ప్రాంతంలో ఒక గుర్తు తెలియని(50)పురుషుని మతదేహాన్ని గురువారం పోలీసులు గుర్తించారు.సుమారు వారం రోజుల క్రితం మతి చెందిన పురుషుడి వ్యక్తి మతదేహంగా గుర్తించారు.పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో మత దేహం పడి ఉంది.ఘటనా స్థలానికి పోలీసులు విచారణ చేపట్టారు. ఇటీవల వరుసగా జరుగుతున్న ఘటనలతో ప్రజలు భీతిల్లి పో తున్నారు. వివరాలు తెలియాల్సిఉంది.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-కావలి:సమాజంలో నిరుపేదలైన గిరిజనులను చైతన్య పరుస్తున్న సామాజిక కార్యకర్త మాలకొండా రెడ్డి పలువురికి ఆదర్శ ప్రాయుడని రాష్ట్ర యానాది సంఘ మహా కూటమి అధ్యక్షులు బాపట్ల వెంకటపతి పేర్కొన్నారు . నెల్లూరు టౌన్ హాల్లో జరిగిన రాష్ట్ర యానాది సంఘాల మహా కూటమి సమావేశంలో మాల కొండా రెడ్డి ఆదర్శ ప్రాయుడు అని రాష్ట్ర యానాది సంఘ నాయకులు బాపట్ల వెంకటపతి మాల కొండా రెడ్డిని అభినందనలతో సత్కరించారు . వెంకటపతి మాట్లాడుతూ గిరిజనులను చైతన్య పరుస్తూ ముఖ్యంగా యానాది సంఘాలను సందర్శించి గిరిజన సంక్షేమ పథకాల పై అవగాహనా కల్పిస్తున్నారు. గిరిజన కమిషన్, లోక్ అదాలత్ పట్ల వారికీ అవగాహన కల్పించి సమాజంలో ఉన్నత

రికార్డులు పరిశీలన

ప్రజాశక్తి-సీతారామపురం: మండలంలోని సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని తహశీల్దార్ ఎంవికె. సుధాకర్ బాబు సూచించారు. గురువారం మండలంలోని అయ్యవారిపల్లి సచివాలయంలో ఆయన తనిఖీ చేసి హాజరు, మూమెంట్ రిజిస్టర్ సిబ్బంది విధి నిర్వహణ రిజిస్టర్‌లను పరిశీలించారు. ప్రతి ఒక్క సచివాలయ సిబ్బంది పనివేళల్లో సచివాలయంలో అందుబాటులో ఉండాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ కచ్చితంగా వేయాలని సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు అందరూ అందుబాటులో ఉండి స్పందన కార్యక్రమం నిర్వహించా లని,సచివాలయం లో సేవలను పెంచాలన్నారు. అనంతరం స్థానిక శ్రీ శక్తి కార్యాలయంలో మండలంలోని బిఎల్‌ఒలతో సమావేశమయ్యారు.

వైసీపీతోనే సంక్షేమం అభివృద్ధి

ప్రజాశక్తి-విడవలూరు: వైసీపీ ప్రభుత్వం లోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యమని విడవలూరు వైస్ ఎంపీపీ ఆవుల శ్రీనివాసులు అన్నారు. లక్ష్మి పురం గ్రామంలో గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఏ ముఖ్య మంత్రి చేపట్టని సంక్షేమం జగన్ సర్కార్‌లో జరిగిందని తెలిపారు. మత్స్య కారులకు వేట నిషేధిత సమయంలో రూ.4వేలు ఉన్నది 10వేల రూపాయలకు పెంచి మత్స్య కారులకు అండగా నిలిచిన ప్రభుత్వం అని అన్నారు. మాజీ మంత్రి కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చొరవతో నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో అర్హులకు పార్టీలకు అతీతంగానే సంక్షేమం అందిస్తున్నారన్నారు. ఆయన వెంట వైసీపీ నాయకులు తొలి సింగారి మోహన్, స్థానిక నాయకులు తదితరులున్నారు.